# ఆకాశంబున నుండి

కాలవ ఒడ్డుననడిచి వెళ్తున్న దిలీప్ కేకలు విని, కుడి వేపుగా ఒడ్డుదిగి గబగబా అడుగు లెస్తూ వెళ్లాడు రాత్రితొమ్మిది గంటలవేళా, యీదరగాలీ కాలవలో నీళ్లు ప్రవహించే చప్పుడు యీరెంటికన్న పైస్థాయిలో కేకలు వినబడుతున్నాయి మరి కొద్ది దూరం వెళ్లేసరికి యిద్దరు కలియబడి, తిట్టుకుంటూ, దూషించుకుంటూ, కొట్టుకుంటున్నారు. ఒకస్త్రీ వారిద్దరినీ విడదీయాలని ప్రయత్నిస్తున్నది ఆమెకి వాళ్లిదరూ అలివిగావటం లేదు అందులో ఒకడు ఆమెను నెట్టేప్పటికి దూరంగా పోయి మామిడి చెట్టు మొదట్లో పడింది, చెట్టుబోదెతాకి మొహం చిట్లి రక్తం చిమ్మింది.

దిలీప్ అక్కడికి చేరి ముందుగా ఆమెనులేవదీశాడు. తాడుకువేలాడుతున్న వదిహేను కాండిల్ బల్బువెలుగులో అక్కడే కట్టబడిన మంచం మీదకూచోబెట్టి కొట్టుకుంటున్నా వారి వేపువెళ్లాడు షర్టుకాలర్ పట్టుకుని లాగాడు జుట్టు గుప్పిటి నిండా చిక్కించుకుని బలంగా లాగేప్పటికి తాగినిషాలో వున్న రాఘవులు చేతు వదులై పై వెనక్కిలాక్కెళ్లాడు దిలీప్ కళ్లు యెర్రగా నిప్పుకణాలల్లేవున్నాయి పౌరం వప్పుజేపుతున్నట్టు అనీలవదాలు గడగడావొర్లిస్తున్నాడు దిలీప్నిగుర్తించాడు రాఘవులు, నేలకూలి దుఃఖించాడు నిలబడి దణ్ణంబెట్టాడు,

నేను కలగజేసుకోలేదుబాబూ సత్తెప్రమాణకంగా చెబుతున్నాను దొరే మొదట తిట్టుతూ చెయ్యిచేసుకున్నాడు నేను నా అప్పు చెల్లుబెట్లమని అడగటానికి వచ్చానంతే నేనువాడి ఆడదాని కోసం రాలేదు దాన్నే అడగండి అసలదే నాచేత

అప్పాయిప్పించింది. అలా అంటూ తూలి వడిపోయాడు రాఘవులు,

దిలీప్‌కి విచారం దుఃఖం కలిగాయి అర్ధశతాబ్దం క్రిందట యీవూరికి ప్రభువు భూములన్నీ వారి తాతముత్తాతలవే ముప్పైఏళ్ళక్రితం లీడింగ్‌లాయర్ పదిహేనేళ్ళక్రితం మున్సి పల్‌ఛైర్మన్ పదేళ్ళక్రితం కార్పొరేటర్ యెంత తూర్పు

ఆశ్రితులతో, క్లయింట్సుతో, రికమెండేషన్ కోసం వచ్చేవారితో ఆయన రెండస్తులమేడలోని కన్సల్టింగ్ హాల్ నిండి వుండేది వీధిలో కొంతమంది ఆయనదర్శనంకోసం యెదురుచూస్తూ నిలబడికనిపించేవారు.

యెదురెగా కొద్దిదూరంలో గుఱ్ఱానికి మాలీసు చేస్తూ వీరాయి కనిపించేవాడు వూళ్లో మొదటిసారి కారుగలవాడాయనే, పోర్టికోలోకారుతుడుస్తూ డ్రైవర్‌సోమూ కనబడేవాడు,

అంత పెద్దఆర్చీవున్న వరండా ఆమేడఒక్కటే ఆవూళ్లో. శివునిగుడికట్టి, లింగప్రతిష్ఠచేయించి అర్చకుని నియమించి గుడికి భూము లిచ్చింది ఆయనపూర్వీకులే యెటువంటిస్థితి కొచ్చాడు రిమెండెడ్‌పైన్ యెంత పనిచేసినై యేగతికిచ్చినై.

దిలీప్ ఆమెసాయంతో నేలమీది మగిషిని తీసికెళ్ళి ఆమె చూపిన నవారు మంచం మీదుంచాడు వేడి నీళ్లూతువాలు తెమ్మని ఆయన్ని తుడిచి, పొడిబట్టతో అద్దాడు కూచోబెట్టి నీళ్ళ గ్లాసు అందించి, పుక్కిలించి వుమ్మేయండి అన్నాడు అ వసైంది చల్లనినీళ్లు తాగించాడు పడుకోబెట్టి దుప్పటి కంఠం

వరకు కప్పాడు ఇంకా బాగా తెలివిరాలేదు సేవచేసిందెవరో గుర్తించలేదు.

దిలీప్ నిటూర్చి నిలబడి ఆమెవంకచూసి అన్నాడు మీరూ కంట్రోల్ చేయలేక పోయానర్న మాట ఆయన్ని అభి మానించే వారింకా అందలేదేమో ఆయనకి,

చేయలనే చూశానండి అడిగించిచ్చేవరకు విలవిలలాడు యే మార్చి సిగరెట్‌పెట్టి పాస్‌షాపులో అప్పపెట్టి తెమ్మని తోలు తాడు పొంచివుండి సమయం చూసి, దాయాదితమ్ముడు మేన గోడలి మొగుడు సీసా అందిస్తాడు. ఆచోములే అసలది అల వాటు చేసింది, ఆయన ఆ స్త్రీ సీసాలకి ఆడోళ్లకి చెల్లు అవుతు న్నది నేనిచ్చేప్పటికి చోములుగారు పారిపోయినారు ఇటు నించి డ్రైవరు రాఘవులొచ్చాడు డబ్బుచెల్లుపెట్టమంటే. నేను నీకు అప్పలేను పత్రిమేది? నీతాత్తో చెప్పకో కోర్టుకిరా దమ్ముం టే. నిన్ను మొసలిలాగా పట్టేవారున్నారా మేంమేం ఒహటి నిన్ను నిలువు దోపిడీ చేయిస్తా అని రెచ్చగొట్టారండీ ఊరుకోండి అంటే వినలేదు.

జానికమ్మని [నువ్వుచేశావుగా నిలువుదోపిడీ యెదీనీదరి జేరినప్పుడు పెద్దపెద్దనగలున్నాయి బంగారబొమ్మలాగా వున్నది ఒక్కొకటే తీసి విరిచిజేబులో వేసుకున్నావు ఆడకూతు రేంచేయలేక యెటూ పోయేదోవలేక నీదగ్గరేవుండిపోయింది. ఆడబిడ్డలసొమ్ము అవహరించుటకంటె కొంగుతో ముష్టిఎత్తు కొనుట మేలు అని నూవాళ్లే కపిత్వం అల్లారు ఇప్పుడు వేస్తున్న పని అప్పుడేచేస్తేబాగుండేది, అన్నాడు ఆడూ చుక్కేసుకునే

వచ్చినట్టున్నాడ బాబూ లేకపోతే అగ్రకులం వాదినలా కదుగుతాడా.

యేమిటాని కూస్తున్నావు నిన్నివాళ పేల్చేస్తా నువ్వాచ్చేది అప్పు చెల్లుబెట్లమని అడగటానిక్కాదు అదిమిష దాన్ని నానుండి విడదీసి నీసొంతం చేసుకోవాలని ఉండునీవని చెప్తా నివాళ దానికేసులన్నీ పరిష్కరిస్తున్నా అందుకని నా అందుకని నాకాళ్ళకాడ పడివున్నది అని లేచాడు దొర.

రాఘవులికీ చెప్పివాడిని బెట్టియా బోతే వాడూ వినలేదు బాబూ రెండుకార్లు చౌకగా కొనితానే రిపేర్లుచేసి కొత్తవిగా మార్చాడు వాటిని అద్దెకిస్తాడు తానే తొలుతాడు మెకానిక్, సీసాలూకొనితెచ్చి యెక్కువధరకి అమ్ముతాడు అదీ వాడి ధైర్యం మరోసారిరా అంటే కాస్తాకూస్తాగాదు వడివేలు దొర సంపాదనంతానువే కాజేస్తున్నావు అని నన్ను పట్టుకున్నాడు.

దాని వంటి మీద చెయ్యివేశావా నీరక్తం కళ్ళజూస్తా అని లేచాడు గౌర నేనుచూస్తా నీరక్తం అలా అంటూ యిద్దరూ కలియబడ్డారు సమయానికి మీరొచ్చి యిద్దర్ని బతికించారు అని కళ్లుతుడుచుకున్నది సరోజిని.

హేమచంద్ర గొప్పింటిబిడ్డే వారిపూర్వీకులను ఆచారమూ వ్యవహారమూ గలవారే. వయసుతోపాటు, ఆకర్షణా అందమూ అబ్బినాయి చదువు మెరుగుపెట్టి మెరిపించింది.

రంభవంటి అమ్మాయి సిరిగలయింటినించి భార్యగా వచ్చింది న్యాయవాద వృత్తి తెల్లని పతాకం యెగురవేపింది మల్లెమొగ్గలాంటికూతురు వుయ్యాల్లో వూగింది పిల్లపేరు అపరంజి

అప్రెంటిస్ కాగానే స్వంత ప్రాక్టీస్ మొదలెట్టాడు హేమచంద్ర కక్షిదారులు కన్సల్టేషన్ కోసంవచ్చి, తమ కేసుల వివరాలు చెప్పటమయాక,

మున్సిపల్ ఛైర్మన్‌గా వచ్చి ఆపీఠానికి అందం గౌరవం తేవాలి మీరు కొంతమంది నగలు పెట్టుకుంటే సార్: నగలకే అందమొస్తుంది అలాగన్నమాట కౌన్సిలర్‌గా మీకు మంచి పేరు పలుకుబడి వచ్చాయి ఛైర్మన్‌గావటం నల్లేరుమీద బండి నడిచినట్టే సార్ మేము ప్రాపగండాచేస్తాము మద్దతిస్తాము. అని పూరించారు, పూలుబండిలాగా పూశాడు హేమచంద్ర.

వస్తు ప్రదర్శనశాల ఆరంభించాము చిన్న బిల్డింగ్ చుట్టూ పూలతోట రాజవీధి మీదే వున్నది మనవూరి పేరులు అని ముఖచిత్రాలు గోడలకి వేలాడదీయించదలిచాము మీరీవూరి మొదటి ప్రభువులు ముఖచిత్రలిప్పించండి అపురూపమైన వస్తువువిప్పించండి నమస్కారం అనిబాగా గాలివట్టించి తెచ్చినకానుకలు బల్లమీదుంచారు బెలూన్‌లాగా వుబ్బిపోయాడు హేమచంద్ర

జాతీయ పిత, లేబరేటర్ అని పేరుగాంచిన బాపూ మొదటే తన అనుయాయులకు చెప్పారు.

పదవులలోకి పోకండి పోయిచేయగలిగినదేమీ వుండదు. తన వూరికి, తనదేశీయులకి, చేయగలిగిన మంచి యివతలుండే చేయచ్చు అనేకవస్లమీద జనులు, పదవిలో ఉన్నవారి చుట్టూమూగుతారు లొంగదీస్తారు నీవేమి చేయదలచావో అది మరిచిపోతావు వందిమాగధుల మాటలే వినబడతాయి.

అలాగే ప్రసిద్ధికెక్కిన వాయులీన విద్వాంసుడు, సంగీతము జంత్రీవాయిద్యము నేర్వాలని వచ్చినవిద్యార్థులకు హితము చెప్పేవాడట విద్యను ఆరాధించాలని, సరస్వతిని ఆరాధించాలనీ నేర్వండి దూరశ్రవణంలో ప్రోగామ్ తెచ్చుకోవాలనే వుబలాటంతో విద్యనేర్వద్దు. శ్రమించి, యేళ్ళతరబడి సాధనచేసి స్వాధీనం చేసుకున్న విద్యను, నీ ప్రతిభ చూపమని అరవై అయిదు నిమిషాలట్టిమిస్తాడు. నిరాశమిగులుతుంది. అవి పసిడి తునకలు.

పదవీ, పరపతీ, అందం అనే జబ్బులు అటాక్‌చేసి ఛైర్మన్ బ్రెయిన్స్‌ని డామేజ్ చేసినై వందిమాగధులు, కనుసన్నల్లో మెలగే వస్తాదులూ చాలక, స్త్రీలు గూడా తమవన్నె మీద ఛైర్మన్‌గారి భవంతిని పావనం చేయసాగారు కంటి మెర మెర అనే ఇన్‌ఫెక్షన్ గూడా వచ్చింది ఛైర్మన్‌గారికి నేత్ర వ్యాధుల నిపుణుని సంప్రదించవెళ్లాడు.

మరీ దురదలు మెరమెర భరించలేనంతగా వున్నాయి. మందులేదూ క్యూర్ చేయలేరూ? అనడిగాడు ఛైర్మన్.

డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అనే బోర్డు తిన్నగాకనపడలేదు ఛైర్మన్‌గారికి ఆడాక్టర్‌కేమో ఛైర్మన్‌గార్ని నొప్పిస్తే నష్టమని పించింది అందుకని,

నిగ్రహమనేది గొప్ప మందు. మీరేమని పేరుబడుతున్నారో తెలుసా? అన్నాడు నవ్వుతూ.

తెలియదు యేమని పేరు పడుతున్నానో మీరుచెప్పండి,

రోమాంటిక్ హీరో అని పేరు బడ్డారు,

రోమాన్సుకి ట్రైమేదీ ఊరికే నిందవేశారేమో, కోనీయిలా అందాము సరసుడనీ, కర్కోటకుడు కాదనీ ఆంధ్రభోజుడు సరసుడే.

మరి అందం అందుబాటులో వుంటే యేం చేయాలీ?

టెంప్టేషని గెలవాలి. అవని చేయలేకే లంకేశ్వరుడు పతనం చెందాడు ఆయన స్కాలరే అయినా టెంప్టేషన్కి డిజైర్‌కీ లొంగిపోయాడు.

నేను రావణాసురుడులాగా కనిస్తున్నానా?

లంకేశ్వరుడు గొప్పవాడేగా దశకంఠుడు అంటే పది యింద్రియాలని నెత్తికెక్కించుకున్నడని, ఒకస్కాలర్ నిఘంటువు చూపాడు,

సీతా సర్వాంగ సుందరీ అని యెక్కడోచదివాను సుమండీ కనక టెంప్టేషన్ గెలవలేకపోయాడేమో రావణుడు ఆయన డిజైరేమిటీ? తాను కొంతఒప్పుకుంటూ హాస్యంలోకిదిగాడు ఛైర్మన్

యెక్కడెక్కడి బంగారం తెచ్చిలంకాపట్నమంతా బంగారంతో నిర్మించాలని డిజైర్ జనస్థానంలో బంగారమున్నది దానికి రక్షణతక్కువ అని విన్నాడట దాన్ని తేవటానికివెళ్లాడు

మీరేవో గూఢంగా చెపుతున్నారే, అని నవ్వాలని చూచాడు, ఛైర్మన్.

మీరూస్కాలరేగా ఇంగ్లీషులో ఆశుకవిత్వం చెప్తారని విన్నాను. ఆడవాళ్లవంటి మీద బంగారం కంటబడగానే,

డిగ్రీర్ని గెలవాలి ఆడబిడ్డలసొమ్ము అపహరించుటకంటె కొంగు తోముష్టెత్తు కొనుటమేలు అన్నాడొక శతకకారుడు.

మరొకయిద్దరు పిలాసఫీ ప్రొఫెసర్లు రావటం చూసి, లేచి నిలబడ్డాడు డాక్టరు చైర్మనూలేచాడు.

ఇనప్పెట్టెతలుపుతీసి తన రవ్వల కమ్మల పెట్టెకోసం చూస్తున్నది కమలమ్మ చైర్మన్ భార్య విద్యుద్దీపంవెల్తురులో నోట్లకట్టలబొత్తులు రబ్బర్‌బాండ్స్‌తో బిగింపబడివున్నవి కళ్లు జిగేల్‌మనిపించాయి పకుందాశ్చర్యపోయింది,

ఇంతడబ్బెక్కడిదో! అనినోటిమీద చేయి వేసుకున్నాది.

కూతురు అపరంజి తండ్రిదగ్గర గునవటం గుర్తొచ్చింది అపరంజి యెమ్మెస్సీ చదువుతానంటుంది, సినిమారీలు వరు గెత్తింది త్రివర్ణ చిత్రమే కంటబడింది కమలమ్మాకి.

ఇప్పుడే యేం పెళ్లి నాన్నా నాకూ? నేనంటే బావకిష్టం లేదు నేను హోమ్‌సైన్సెస్ యెమ్మెస్సీ చదువుతా నాకు బావని చేసుకోవాలనిలేదు. పరాయి సంబంధమే చూడరాదూ? ఛైర్మన్ మనవూళ్లో హోమ్‌సైన్సెస్ యమ్మెస్సీలేదు. బరోడాలో వున్నది నాకుఫస్టొచ్చింది నాన్నా స్కాలర్‌షిప్ సీటూ వస్తాయన్నది మామెడమ్ ఆశగొంతులో వినబడింది.

పరాయి వూళ్లొచదివేంత అవసరమే మొచ్చింది?

చదివించడని, పెళ్లిచేయ నిశ్చయించాడనీ, అదీ బావకే ననీ తనకోసంతపించే బాబూరావు కివ్వడనీ అర్థమైన అపరంజి

హర్ట్ అయింది కాని మేళ్లిగానే అన్నది.

బాపకేయివ్వాల్సిన అవసరమేమున్నది? పళ్లకిచ్చాయ్య అని నిక్ నేమ్ వున్నది బావకి,

యేనిక్‌నేమున్నా నాబావమరిది రామం ప్రమాదంలో పోయాక, నేనే నాచెల్లి ఆస్తిపాస్తులు చూడాల్సి వచ్చింది అందుకే గోపాలక్రిష్ణ చెల్లెల్ని సరోజను, నా మేనగోడల్ని మళ్లా మనవేపేయిచ్చాము ఆ స్త్రీ చదువూవున్న సంబంధం పరాయిగా పోనివ్వము నిన్నిస్తా నాబావమరిది ఆస్తినాచేతిలోనే వుంటుంది కట్నం ఔడదపుండదు దండగ పరాయిగా అయితే మనతాహతుకి తగ్గదిపెతకాలి చాలా వదిలిస్తారు పరాయివారు.

వదిలివేసేందుకు చాలా సంపాయించావుగా నానా గుడికట్టుకునేందుకూ వారెన్నికచేసినచోట భూమియిప్పించావు

యెక్కడా మీటరు భూమి దొరకలేదండీ అరతస్తుల భవనాలతో పూరునిండిపోయింది అనిసొరాష్ట నించివచ్చి వ్యాపారం పెట్టుకున్న వారడిగితే. నిన్ను ప్లీజ్ చేసినవారికిప్పించావు అది నాకట్నం ధారపోయటానిక్కదూ? అని నవ్వింది.

కాదు అది నామేనగోడలు మొగుడు జానకిరాం, ఫిల్మ్ తీస్తున్నాము షేర్లుకొంటున్నారు నువ్వుగూడా షేర్‌హోల్డర్‌వి కావాలి మంచి కధ. పేరుబడ్డతారలుగాక, కొత్తగా తెరమీదికెకిన తారల్ని గూడా బుక్ చేశాము అంటే సరేనన్నా వాళ్లు రేపువస్తారు రాతకోత లైపోతై.

కానినాన్నా! బావ డిప్సోకి వెళ్తున్నాడనీ క్లాసెస్‌కి అటెండ్‌కావటం లేదనీ, ఎడిక్ట్‌కూడా అయినట్టున్నాడనీ, నీ ఫ్రెండు వార్తలు తెచ్చాడు అయినాబావకి నెలనెలా చాలా పంపిస్తున్నావు, అనిగునిసింది అంటె అలామరోడిక్కివ్వచ్చుగా అని.

యేదో గోపాలకృష్ణ యింకా చిన్నవాడు అన్నీ కనుక్కుని మాన్పిస్తా విదేశం పంపించి నయం చేయిస్తాను నువూవెళ్ళచ్చు

తనసంగతి తేలిపోయింది, అందుకని మాట మార్చాలని అపరంజి. తమ్ముడి కూడా పరాయిగా కాకుండా, బంధువుల లోనే చూస్తున్నావా,

పరాయి వాళ్లే, వాళ్లే వస్తున్నా రిసాముని వాళ్ళేయెక్కువ యిచ్చేట్టున్నారు మనలోరే అయితే, పిల్లపేర పసుపు కుంకం కింద కొంచెం భూమియిస్తారంతే కాసినినగలు పెడతారంతె. అనినవ్వాడు తండ్రి, అక్కడినించి బంధు బలగం, చుట్టరికం తిరగవేస్తూ వచ్చి స్థిరాయించి, అన్నివ్యహారాలూ, ఉచి తంగా పరిష్కరించమంటారు.

నాన్నకి డబ్బుమీద దృష్టివున్నది అనిగొణుకుంటూ అపరంజి తండ్రియెదుటినించి వెళ్ళిపోయింది.

కమలమ్మ కళ్లు మెరిసినై రవ్వలదుద్దుల పెట్టికోసం వెతకటం మానేసి, కసిని పోట్లకట్టబెందుకున్నాది. తలుపు మూసితాళం బిగించింది తాళాలగుత్తి యెప్పుడూ దాచే అరలో దాచి, తన గదికి వెళ్ళిపోయింది.

లీడింగ్‌లాయర్ హేమచంద్ర వాదిస్తున్నాడు ప్రతివాది శివకామేశ్వరి బోనులో నిలబడి బోనుపట్టుకుని వున్నది మంచి రూపని ఆధునికమైన కట్టుబొట్టూ అలంకారం.

వాడి తండ్రి నరసింగరావుగారు పర్సనల్ అసిస్టెంట్ అఫ్ కలెక్టర్ ధనరాజ్ ఆఫ్రికానించి వచ్చిన రెఫ్యూజీలకి అప్పుడు ఉద్యోగావకాశాలు కల్పించారు ప్రభుత్వం అప్పుడు తెలుగు జిల్లాకి కలెక్టర్‌గా వేశారు ధనరాజ్‌గార్ని నరసింగరావు గారు యెదురుగా బోనులో నిలబడివున్నాడు.

నా కొడుకు తెలివి గలవాడుగాడు తేలిగ్గా మోసబోయే వాడు చిన్నతనంలోనే ఈమె వానిని వంచించి వైద్యంచేస్తున్నట్లు నటిస్తూ నాకొడుకును లోబరుచుకున్నది వాడిక మరొక స్త్రీని పెళ్లాడనని భీష్మించాడు. ఒక్కడేకొడుకు గనక నా ఆస్తి వానికే దక్కుతుంది, నేను పొజిషన్లోవున్నాను గనక వాడి ద్వారా నాచేత అన్నివ్యవహారాలు పరిష్కరించుకుంటున్నది, వైద్యంచాలు, నాకొడును నర్సింగ్ హోమ్‌నుంచి పంపివేయమన్నాను ఖర్చులచ్చుకోవాలన్నది నాకొడుకును నేనెలాగో వప్పుకుని యింట్లోవుంచగలిగినా యేలావడుతుందో మళ్లా గోల్డ్ ఫిష్‌ని పట్టినట్టుపడుతుంది న్యాయవిచారణచేసి, నాకొడుకును నాకిప్పించాలనీ, ఆమెకి శిక్షవేయించాలనీ కోర్టువారికి మనవి చేసుకుంటున్నాను ప్రస్తుతం నాకొడుకు ఆమె నర్సింగ్‌హోంలోనే వున్నాడు ఖర్చులుభరిస్తున్నను కోర్టువారు కనికరించితేల్చక పోతేనేనేయేదో మార్గంచూసుకోవాల్సి వస్తుంది. అని పుత్రరీయంతో మొహం న్యాయాధిపతి ప్రతివాది వంకచూశాడు,

నేను మొదటే వారించాను యువరానర్! నేను ఫిజిషన్ని అంతే సైకియాస్ట్రిస్టునుగాను సైకియాట్రిస్‌ను కన్సల్ట్‌చేయా ల్సిన కేసునీది అంటే విన్నాడుగాదు. నేనే తీసికెళ్ళి అట్టి వైద్యుని కప్పగించా మళ్లానావద్దకే వచ్చాడు అతనే జిగురు లాగా నన్ను పట్టుకున్నాడు వదిలించుకోవాలని, లాయర్ని సంప్రదిస్తుండగా, తండ్రేమొదట నామీదకేసు పెట్టారు నేను నిర్దోషిని లాయర్ని నియమించుకున్నాను. అని హేమచంద్ర వంక చూసింది శివకామేశ్వరి,

వాదప్రతివాదాలూ, క్రాసెగ్జామినేషన్ జరువుతున్న లీడింగ్ లాయర్ హేమచంద్ర పడిపోతుండగా, దవాలీఖంట్రో తూఒక కాన్‌స్టేబుల్ పరుగెతుకొచ్చి పట్టుకున్నారు.

కోర్టు యొడ్జరన్డ్ అని లేచాడు న్యాయాధిపతి,

హేమచంద్రకి తెలివి రాలేదని, కేసుమరునటికి వాయిదా పడింది,

డెంటిస్ట్ క్లినిక్‌లో కుర్చీలో వున్నది శివకామేశ్వరి తన మీదికేసూ యీపంటి సలుపూ బాధాకరంగా తయారైనాయి, గవర్న్‌మెంట్‌జాబూ రాలేదు. మరీ గ్రామాల్లో హెల్త్‌సెంట ర్సులో వేస్తేచేయలేకపోయింది తాను ఇళ్లకెళ్లాలంటే మరీదుర్భ రం పేడవాసనా యిండీ సెన్సీ, శుభ్రతతక్కువ

శ్యామసుందర్ డెంటిస్ట్ కూడా ప్రైవేట్ ప్రాక్టీసే పెట్టు కున్నాడు అదే బావుందన్నాడు వచ్చినంతే వస్తుంది అన్నాడు

ఆయన్ని పెట్టుకున్నారేం మేడమ్? ఆయన్ని రెండు డబ్బులయిబు పట్టుకున్నాయి పదవీ అధికారం రెండూవదిలేశాయి

నిరాశవల్ల వాటికి వశమైనాడు మీదంతం పికేయాలి చిగురు లిచ్చి వదులైంది దంతం పుచ్చింది లోపల గుల్ల వున్నది రక్తనుందక గట్టివదార్థం, కారం తాకగానే కుదుపులేస్తున్నది, యెదురుగా నిలబడి చెప్పాడు,

అతని వంకచూసింది తీసేయండి డాక్టర్ ఈదంతం ఆ అబ్బాయి. పోతేనే నాకీబాధ విరగడౌతుంది. అన్నది,

మీరేమో షోకేసులో బొమ్మలాగా వుంటారైపాయె పీజు యేరూపంలో యివ్వమంటాడో! అని హాస్యమాడుతూ బాధ తగ్గించాలని చూశాడు.

పెద్దవాడేగా.

అందుకే నిరపాయకరమని ఆయన ఐడియా ఒకపాతి కేళ్లమ్మాయి భర్తపోయి, అత్తవారితో వేగలేక యీయనతో చెప్పుకున్నది కేసుగెలిపించి, ఆమెభర్త వాటావచ్చేట్టు చేశాడు కాని ఆమె ఆయన వద్దేవుండిపోయింది ఇంకాతల్లివేపు నించీ తండ్రివేపునించీ ఆస్తిరావాలిట అన్నదమ్ములు ద్రోహం తల పెట్టారుట,

నేను పెట్టుకోలేదండీ అయన్నీ ఒక పేరున్న పెద్దవారైన లాయరుగార్నే సంప్రదించాను కేసంతావిన్నాడు, అలాయరు గాడు.

యిటువంటికేసు గెలిపించగలవాడు మాలీడింగ్ లాయరే ఒకవస్తాడు రేప్ కేసులో యిరుక్కుంటే డ్రిమెట్రిక్ చేసి విడిపించాడు పరిహారమూ యివ్వక్కర్లేదని తీర్పువచ్చింది ఒకేపోలిక గల కవలల్ని మార్చి అలా ఫ్రేమ్ చేశారని నిరూపించాడు

అదితమాషా అలా తవ్వితలకెత్తి గెలిపించటంలో స్పెషలైజ్ చేశాడు మాలీడింగ్ లాయర్.

లీడింగ్‌లాయరంటున్నారు ఛైర్మన్‌గారని చెప్పుకుంటారు ఆయనేనా? అని అడిగాను

అదెప్పటిదోయిక్ష్వాకులనాటి పేరు ఇప్పుడు యిదేబిరుదు మంచిమాటకారి, భాగ్యశాలి, అట్రాక్టివ్ అని విన్నానే.

అవేకొంపముంచాయి ఆ సుటకారితనంతోనే బోల్తారాట్టించే వాడు అవే అవినీతి నేరాలు నెత్తికెక్కించాయి కొడుకూ అల్లుడూ చేతికందిరాకపోగా చాలాఖర్చు చేయించారు. బాలెన్స్ ఆఫ్ మైండ్ కోల్పోయాడు,

యిప్పుడింకా కేసుగెలిపించగలడూ సెవెంటీ అని విన్నానే

సెవెంటీ మైలురాయి దాటాడు విధికృతం కింద లా ప్రాక్టీస్ చేస్తున్నాడు.

అంటే?

అల్లుని ఎడిక్షన్ కుదిర్చేందుకు జర్మనీ పంపించి కుదిరాక తానే వెళ్లియింటికి తెచ్చాడు జాబ్‌లో పెట్టాడుదాంతో వాడి ఆస్తిహరించుకుపోయింది యేదో ఖాదీభాండార్లో పద్దురాసే పనిలో పెట్టగలిగాడు.

కొడుకును ముందే చెక్ చేయలేదూ. యీయనాపని అందుకునే నాటికే వాడి వ్యవహారం చేయిదాటిపోయింది వాడు తారలతో ఫ్రెండ్లీగా వుండి ఒకామెను పెళ్లిగూడా ఆడాడు

షేర్‌హోల్డర్‌గావుంటూ నెగ్గుకొస్తూ పెద్దపొరపాటీచేశాడు భార్యాత నూ హామివుండిపెద్దమొత్తం అప్పుయిప్పించాడు అంటే తెరవెనుక నిర్మాత అన్నమాట ఆఫిల్మ్‌ఫ్లాప్ అయి అప్పుపై కితేలిందిఅవన్నీ వరిక్కొరించి. కొడుకుడైవోర్సు యిప్పించేప్పటికి పొలాలు నాస్తి నారాయణా అయాయివాడిని యిల్లరికపుటల్లుడుగా స్థిరపరిచిచేతులు దులుపుకున్నాడు మాలీడింగ్‌లాయరు,

భార్య?

తగ్గతాళం కొయ్యమేళం అయింది ఈయనతోగెలవలేక ఇల్లు మానేజ్‌మెంట్ అపాధ్యమై, పిల్లల్ని అదుపు చేయలేక తమ్ముడి దగ్గరకెళ్ళిపోయింది మరదలు యీవిడ ఒర్పుకి టెస్టు పెట్టింది నిభాంకయిచుకుని వుండలేక వేరేవూరు వెళ్ళిపోయింది ఇపుడొంటరిగానే వుంటున్నాది మేనల్లునికి పిల్లనివ్వ నంటే, పెద్దఆస్తి, నీకూతురు నీవద్దే వుంటుంది అనినోరెత్త నీయలేదుట ఒకక్షయింటు ఒంటెడునగలతోవచ్చింది దాం చరాస్తి దాని కిప్పించాడు అదిక్కడేవుండిపోయింది ఆసవితికి పూడిగం చేయ లకపోయింది భార్య కూతురూసవితీ ఒకమురా సవితినగలు పెద్దవి మాయమైనై భార్యానిందపడలేక వెళ్ళిపోయింది.

అత్తగారు లేదూ?

ఉన్నాది పోవోకు పోతే మరీనష్టం అని ఆపాలని చూసింది. నీకొడుకు చేసేపన్లు, అనేమాటలూ బాగున్నాయా అత్తా! అని నిలదీసిందట దానికామె విషాదంగా నవ్వి. నీశక్తిమేరకు నీతెలితేటల్ని యిక్కడే ప్రదర్శించు వెళ్లిపోతే కుక్కలుచింపిన విస్తరిలాగా అవుతుంది అన్నాట ఇక్కడెందుకు ప్రదర్శించాలీ? యేమిటీలాటc? అని వెళ్ళిపోయింది కోడలు కోడలు మీద

కొడుకు చెయ్యి చేసుకోబం చూసిన అత్తగారు యేమీ చేయ లేక పోయింది.

దంతవైద్యుడు సిరెంజిలోకి మందెక్కించాడు,

ఇది తీసుకుంటే తిమ్మిరెక్కినప్పి తెలియదు నోరు తెరవండి మేడమ్ థాంక్స్‌ఫర్‌ది థిల్లర్ స్టోరీ అని నవ్వించాడు,

దంతం తీసి బేసిన్లో పడేశాడు ఐస్‌వాటరె పుక్కలపట్టించాడు ఐస్‌వాటర్లోంచి దూదితీసిదంతం తీసిన చోటన చాకు నోరు మూయాలి అని చెప్పాడు నవ్వుతూ బేసిన్లో చేతులు కడుక్కొంటా అన్నాడు అంత డిటెయిల్డుగా యెందుకుచెప్పాడూ చాలా సేవుమిమ్మల్ని కూచోబెట్టాలనా?

కామేశ్వరి మొహంచిట్లించింది. తల అదురుతున్నాది. బల్లమీద పెన్నూ కాగితం కంటబడ్డాయి లేచివెళ్లి ఆబల్లముందు కూచుని రాసింది,

నన్ను చూడాలనిగారు నాతో పని వున్నది. కూతురు డేలివరీకివచ్చింది. ఆయనే యీలీడింగ్ లాయరుగార్ని పిలిపించి పరిచయంశారు కేసువివరాలు చెప్పాడు అయన చెల్లికి స్త్రీలవ్యాధి సోకింది కూతురుకి నర్వస్‌బ్రేక్‌డౌన్ వచ్చింది ఆరెండూకుదర్చాలని చెప్పి కేసువట్టారు లీడింగ్‌లాయరుగారు, అనిపెన్‌మూసి బల్లమీదపెట్టింది.

చేయితుడుకుంటూవచ్చాడు దంతవైద్యుడు నేను మీకు బాధగుర్తురాకండా వుండాలని అన్నానంతే సారీ ఐస్‌క్రీమ్ తినచ్చు చల్లనిపాలుతాగచ్చు మెత్తని చపాతీ బ్రెడ్‌పాలలో ముంచితినచ్చు దూది తడియగానే తీసేసి మళ్లొచల్లనిదూది

పెట్టుకోవాలి అని కాగితం తీసి చింపి చెత్తబుట్టలో పడేశాడు డాక్టర్ మరొకపేషంటు లోపలికి రావటం చూసి లేచింది కామేశ్వరి.

అలాకుర్చీలోకూచోండి తలవెనక్కి అనించాలి. అంటున్నాడు శ్యామసుందర్.

కామేశ్వం డెంటర్ క్లినిక్ బయటికి వచ్చింది,

కృష్ణతులసీ నర్సింగ్‌హోమ్ ఇరవై నాలుగ్గంటలూ వైద్యం అందును ఎమర్జన్సీకేసులు చూడబడను అనే బల్ల కలిగిన నర్సింగ్‌హోమ్‌కి సరీగ్గా ఒప్పుకున్నవేళకిచ్చాడు దిలీప్ ఒక్కొక్కటే చూస్తూ ఖాళీబెడ్‌దగ్గరకొచ్చి నిలడిబపోయాడు.

యీ బెడ్‌మీది పేషంట్ యేడీ? అనడిగాడు.

పారిపోయినారండీ పట్టుకోలేకపోయినాము టోకరా వేశారు మాటలతో బోల్తా కొట్టించారు మంచినిద్రలో వున్నట్టు నటించారు అని విచారంగా చూసింది నర్సు పద్మిని,

డాక్టర్ సూర్యం ఫిజిషన్ అండ్ సర్జన్‌వచ్చాడు డాక్టర్ శివానంద సైకియాట్రిస్ట్ వచ్చాడు.

పొద్దున యెనిమిది గంటలైంది సూర్యకిరణాలు చెట్ల ఆకులకొమ్మల, రెమ్మలమధ్య నించి చొచ్చుకువచ్చి అద్దాల తలుపులమీదపడి వెలుతురు ప్రసారం చేస్తూలోపలికి రావాలని చూస్తున్నాయి,

తలుపులు మూసి యినపబద్దీలు వేయలేదూ? గేటుకి తాళం వేయలేదూ? సూర్యం అడిగాడు.

వేశామండి వాచ్‌మన్ గూడా వున్నాడు మస్కావేశారేమో సార్. యెంతబాగా వాదిచ్చి క్రాసెగ్జామిన్ చేసి సాక్షిని తనిష్టం వచ్చినట్టు చెప్పించగలరో అంతబాగా మనిషిని తనుచెప్పినట్టు చేయించగలరండి కళ్లల్లోమాటల్లోవున్నాదండి ఆయనశక్తి అంతే అన్నాడు వార్డుబోయ్ బోగులు తక్కిన పేషంట్సు నడిగితే చప్పుడేమీకాలేదు మాకు నిద్రమాత్రలిచ్చారు మేలుకువరాలేదు మేమూ తెల్లారేలేచాము అన్నారండి మిడ్‌వైఫ్ లత అన్నది.

నైట్‌డ్యూటీ వాళ్లేరీ? సూర్యం అడిగాడు,

జరుగంటలకి వెళ్ళిపోయారండి యేం చెప్పలేదు.

ముగ్గురుడాక్టర్లూ అక్కడున్న వారిని కుట్రలోపాల్గొన్న వారిని చూసినట్టు చూశారు ఒకరి మొహాలొకరుచూసుకున్నారు.

ఇప్పుడు విచారణ కాదుముఖ్యం మనిషిని పట్టుకోవాలి. దిలీప్? నాకారులోపోదాం సూర్యంగారికి డ్యూటీ వున్నది నేనే డ్రైవ్ చేస్తా లాయరుగారికి మతి చలించిందేమో మతి చలించిన వాళ్లు మామూలు వాళ్లకన్న తెలివిగా మాట్లాడుతారు. ఆయనసలేమాటకారి శివానందం గేటువేపు నడిస్తే దిలీప్ అనుసరించాడు పట్టుకోగలమనుకుంటాను డాక్టర్ అని కారులో కూచున్నాడు సూర్యం రౌండ్సు తిరగటానికి వెళ్లాడు.

నగరమంతా తిరుగుతూ, గుంపులను చూస్తూ, గుర్తులు చెప్పిఇటువంటిమనిషి యిటుగా వచ్చాడా? అని అడుగుతూ, కారులో వెళ్తూనే వున్నారు

పదకొండుదాడింది యెండతీవ్రమౌతున్నది, డిసెంబరు నెల మొదటి వారంగడిచింది మంచు పడుతున్నా యెండ తీవ్రంగానే వున్నది దూరానపొగమంచు కనబడుతున్నది,

నాలుగు రోడ్లకూడలి, కొట్లముందు, రైలుకట్టకిందుగా తూములనుండి. రాచబాటమీద, సందుగొందులు చూస్తూ కారుదూసుకుపోయింది కాఫీతాగి మళ్లాబయల్దేరారు.

పన్నెండుకావస్తున్నది. వాచీచూసుకున్నాడు దిలీప్ ముందు విండ్‌షీల్డులోంచి చూశాడు జనంగుంపుగా కేకలువేస్తూ చేతులు పైకెత్తి అరుస్తు వెళ్తున్నారు వారి మధ్యలో ఒకవృద్ధు తలనెరిసింది కాని చిక్కని క్రాపే సూటిపావడ తలవెనక చిన్న పిలకముడివేసి ఉన్నదిషర్టుచిరిగింది ధోవతీ మాసింది చిరిగిన షర్టులోంచి లావాటి జంధ్యంకనబడుతున్నది పాదాలకు చెప్పులు లేవు మనిషి తెలుపు పొడుగాటి ముక్కు పెద్దకళ్లు కోల మొహం చేతులు పైకెత్తి ఆడిస్తు బిగ్గరగా అంటున్నాడు నవ్వుమొహం

చేయండి చేయగలిగిన పాపాలన్నీ చేయండి యేం భయంలేదు, డోంట్‌వరీ మన చేతులో యేంలేదు అపైవాడలా నడిపిస్తాడు. యేదైనా కథరాద్దామని పోతే లేదా ఉత్తరం వాద్దామని కూచుంటే కలం దానిష్టమొచ్చినట్టు వ్రాసుకు పోతుందని ఒకగొప్పరచయిత అన్నాడు అలాగేవిధి దానిష్టమొచ్చినట్టు నడిపించుకెళ్తుంది అంతాముందే నిర్ణయమై పోతుందిట కృష్ణభగవానుడు చెప్పాడర్జునునితో తనే జటిల సమస్యలు ఆకర్షణ కల్పించి తనే జ్ఞానోదయం కలిగిస్తాడట ట్రిబిపెంటెన్నుకి ట్వెంటీఫోరవర్స్ చాలన్నాడొక వ్రిబుద్ధుడు రామదాసేమో, కరినేలింది హుళక్కి, ద్రౌపదికొచింది దబ్బర నీవు అన్నాదుకుని కాపాడాలి నీలోకలుపుకోవాలి లేకపోతే అంతే అన్నాడు ఒకగొప్పవాగ్గేయకారుడు, నాపాపము

నాతో నుంటే. శ్రీవతి నీకేమిబిరుదో అని పాడాడు మరొక అద్వైతి నాపాపాలని చిట్టారాయలేక, చిత్రగుప్తుడు కొన్ని దాటవేశాడు కొన్ని మరిచిపోయాడు నీవో, క్రూరాత్ముడజామీళుడు నారాయణ యనుచు ఆత్మనందనుబిలువన్ యేలుకున్న వాడివి వైకుంఠము తేలిగ్గానే యిచ్చావు ఖడ్వాంగధరుడు రెండుగడియలలో వైకుంఠము చూరగొనియె అటివాడివేకాక హరిర్హరతి పాపాని నదిలోని నీరు మనిషిమురికిని కడిగినట్టు కడిగేశే వాడవు అన్నారు.

కాలగర్భంలో కొన్నాళ్లు హీరోవర్షిప్ పైకివచ్చింది వాడెట్టి వాడైనాసరే రుస్తుమ్ మహావీరుడు తనకొడుకు షోహరాబ్‌ను దొంగబోటుపొడిచాడు,

మరికొన్నాళ్లు హింసచూడలేక భక్తికల్ట్‌లేవదీశారు సక్కుబాయి కథ అదే చెప్పింది గౌరాంగ శ్రీకృష్ణచైతన్య. తుకారాం సూరదాసుస్ నర్సి మెహతా అదే చెప్పారు,

ఇప్పుడీకొత్తకల్ట్‌లేచింది చేయగలిగిన, పాడువన్ను పాపాలూలూ, దౌర్జన్యమూ చేసేయండి చివరిగడియలలో పశ్చాత్తావపడండి అంటున్నాడు నవ్వుతున్నాడుగానీ విషాచంతో కూడిన నవ్వే అది.

కూడా వున్నవారు వంతపాడుతూ, అదే మంచి పద్ధతి కసితీరిపోతుంది ఈరోజుల్లో నీతికి నిజాయితీకి చోటు లేదు. అంటున్నారు.

పొద్దుటి నిలచీ వచ్చిమంచినీళ్లయినాలేక, అలానడుస్తు అరుస్తున్నాడేమో, శోషవచ్చినోరెండి, నీరసించి, తలతిరిగి పడిపోతుండగా, సమయానికి, దిలీప్, శివానందం. జనాన్ని

తోసివేస్తువచ్చి పడిపోతున్న మనిషిని పట్టుకున్నారు మోసుకెళ్ళి కార్లోవెనక సీట్లో పడుకోబెట్టి తలుపుమూసి కారుతోలుకుపోయారు

జూనియర్ లాయర్ దిలీప్ అడిగాడు యేమంటారు?

మానసికవ్యధగాక, శరీరాన్ని గుల్లచేస్తుమతి పోగొడు తున్న యిప్పుడు వ్యాప్తిలోకొచ్చి భయపెడుతున్న వ్యాధి గూడాసోకిందని టెస్టులవల్ల తేలింది ఈశతాబ్దమొదట్లో టి, బి. అని తెలిసినా, టైఫాయిడ్ అని తెలిసినా యిలాగే ఆశవదలేసి. మృత్యువునాహ్వానించేవారు అదొకరకం మరణశిక్ష అని భావించేవారు దయగాచూస్తు ఆహారమూ, సేవా అందించేవారు ఆజీవుడున్నన్నాళ్లూ కాపాడేవారు. నేను వచ్చి చూసిపోతూ వున్నట్టాను సూర్యంగారున్నారు మీరు కనిబెట్టివుంటారుగా వాళ్ళ వాళ్లెవరన్నా వున్నారా? తెలియజేస్తారా? అనడిగాడు శివానందం నేనేచూస్తాను. యెవరన్నావున్నా వస్తారోరారో కూతురు చెప్పిందేమోగాని, ఆమె యీమధ్యేపోయిందని తెలిసింది అన్నాడు దిలీప్ నర్సింగ్‌హోమ్‌లో పేషంట్ బెడ్‌పక్కనకుర్చీలో వున్నాడు,

కూతురంటే అవరంజి అనే అమేనా? ఆమెకు బ్రెయిన్ ఫీవరొచ్చి పోయిందని నా ఫ్రెండ్ నర్సింగ్‌హోమ్ నడుపుతున్న కనకవల్లి మద్రాస్‌నించి ఉత్తరంవడేసింది ఆమెకి తెలుసేమో లాయిరుగారెక్కడున్నదీ తెలియక వ్రాసివుండాలి భార్తవచ్చి తీసికెళ్లాడట.

అమేనా? అన్నాడు సూర్యం.

ఆమే భార్యా ఐడీ9నాథ్‌లో వున్నట్లు తెలిసింది రాదు? అన్నాడు దిలీప్,

ఆ డాక్టర్లు వెళ్లిపోయారు.

కాఫీతాగిద్దామని ప్లాస్క అందుకుని మూత తిప్పు తున్నాడు దీలీప్, గడియారం మూడుగంటలు చూపుతున్నది.

హేమచంద్ర కళ్లువిప్పాడు దిలీప్‌ని. చూశాడు తానెక్కడు న్నదీ గ్రహించాడు విచారంగానవ్వి,

దిలీప్! నువ్వా నన్ను కాపాడితెచ్చి. కనిపెట్టి వున్నాది. నేను నీకు చేసినదేమంత చెప్పదగ్గరికాదు సుమా.

దిలీప్ నీళ్లూటవలూ అందించాడు ముఖం శుభ్రపరుకు న్నాడు హేమచంద్ర వేడికాఫి రెండుకప్పులు తాగించాడు దిలీప్ దిళ్లుపరిచేసిపడుకో బెట్టి దుప్పటి గుండెలవరక్కిలాగాడు

అలా అనకండి చేసిన మేలు యిచ్చిన ట్రెయినింగ్ మేలే ఔతుంది కీడు యెలా ఔతుంది?

నేను [నా పేరూ డబ్బూ, పరపతీ వెచ్చించి కాపాడిన వారెక్కడున్నారో అసలుగుర్తులేనేమో దిలీప్? నీవు పతనం చెందావంటే స్త్రీలేసుమా కారణం మాయింటో నన్నభిమానించే స్త్రీయేలేదు అందుకే భర్తృహరి నార్యః స్మశానసుమనాయివ వర్జనీయాః అన్నాడు నీకింకా పెళ్లి కాలేదు గదూ అందుకే మానవునిలాగా ఉన్నావు దానవత్త్వం నీదరికిరాలేదింకా నా పతనానికి నాభార్యేకారణం ఒకనాడు నేను ఏకపత్నీ వ్రతుఁడనే నేనెవరితోనన్నా చనవుగా వున్నా, లేక ఆస్త్రీలెనన్నభిమానించి గౌరవంగా చూసినా, అసూయతో ధహించుకపోయి, నన్ను గురించి దుష్ప్రచారం చేసేది, ట్రిక్ చేసి తానన్నది నిజమని చూపేది క్రమంగానిందలు భరించలేక అవన్నీ నిజం చేసి

చూపాలనే కోరిక వ్రిబలింది కాందాకనకాలు రెండూ బాగా ఆర్షిస్తాయిసుమా దిలీప్! ఒకసారి వాటికిలొంగావా యిహ అంతే ఆకాశంబువ నుండి, శంభుని శిరంబందుండి అన్నట్లు వివేక భ్రష్టుడవై పోతావు.

ఒకవాడు వూరికి వ్రిభువును గౌరవమర్యాదలున్న వాడిని ఒక డాక్టర్ని కన్ఫర్డ్‌వేశాను నిగ్రహం సాధనచేయండి కంటే జబ్బు నయమౌతుంది ఇంకా ముదరలేదు మందక్కర్లెదు, అని హితము చెప్పాడు. ఒకసారి ధనాశకులొంగావంటే దిలీప్! యింక అది దైవానికూడా వెరవనీయదు రెండు డబ్బుయూల-టీ తెలుసా?

తెలియదండి కాసేపు నిద్రవట్టించుకోండి ఉద్రేకవడుతున్నారు మొహమంతా బేవురించింది. అని వూరడింపుగా అన్నాడు దిలీప్,

దిలీప్? నాసుస్తీ యెమిటో నాకు తెలుసు ముందు యిందీ మాత్రం గూడా గుర్తుండదేమో నిన్ను గుర్తించలేనేమో వినే వాడుంటే చెప్పుకో వాలనిపిస్తుంది. వేదనకాల్చేస్తున్నది ఈ తత్వ్యంవిన్నావా?

నక్క యొక్కటి యుండెరా కుక్కలను యెగదోలెరా
చిక్కులేకను చిన్నమకరి నిక్కువంబుగమ్రింగెరా

చిక్కు మకరి అంటె అంతరాత్మ పులిని అయిదుగొట్టలు చంపాయిట అంటే పులివంటి అంతరాత్మకు యింద్రియాలు లొంగదీశాయని అంటుండగా హేమచంద్ర కళ్లుముతలువద్దాయి దిలీప్ మొహం అద్దుకుంటూ లేచాడు.

శివానందం. సూర్యం దిలీప్ కుర్చీల్లో కూచునివున్నారు హేమచంద్ర ఖాళీ చేసిన బెడ్‌వంక దిలీప్ విచారంగా చూస్తూ వుండటం తక్కినిద్దరూ గమనించారు.

పొద్దున పదిగంటలైంది. నర్సింగ్‌హోమ్ సందడిగానే వున్నది. స్టాఫ్ యిటూ అటూ తిరుగుతున్నారు.

దిలీప్: విచారించకు నువ్వెవరో ఆయనెవరో. ఇంక కొద్ది గంటలే వ్యవధానమున్నదని అడ్మిట్ చేశావు. చేయగలిగినది చేశావు అన్నాడు శివానందం.

నేనాయన వద్ద అప్రెంటిస్‌గా ఒక సంవత్సరం వున్నానండి. నన్నెన్నడూ చిన్నచూపు చూడలేదు. కూడని పనులు చెప్పలేదు. యెలాంటి కేసులు పట్టాలీ, యెలాంటివి వదలేయాలీ చెప్పారు. నాకిచిన కేసు ఒక్కటీ ఓడిపోలేదండి. విడిగా ప్రాక్టీసు ట్టున్నాక గూడా. అయనిచ్చినవీ. నేను ఫటీవఫ్తే గూడా గెల్చానండి. పొద్దు నేవచ్చాను. కోమా వచ్చిందన్న డాక్టరు మళ్లీ వస్తానని వెళ్ళిపోయాను. యెవరొచ్చి తీసికెళ్ళారు?

ఆమె తెలుసా? శివకామేశ్వరి అనేది జిషన్ ప్రైవేట్ ప్రాక్టీషనర్ ఆమె కేసు గెలిపించారుట. నర్సింగ్‌హోమ్‌లో వున్నారని విని పూలగుచ్ఛము పట్టుకొచ్చింది. యెనిమిదింటికి లాయరుగారి బంధువులెవరో ఆమెకు తెలుసుట. వారికి ట్రీట్‌మెంట్ యిప్పించిందిట. వారిని తెచ్చి, కారులో యీయన్ని వారింటికి తీసికెళ్ళింది, అన్నాడు సూర్యం.

ఆమె దేచివరి కేసనుకుంటా. తీర్పు యెలా యిచ్చారో చెప్పిందా? అనడిగాడు దిలీప్

చెప్పలేదు నేనడగలేదు ట్రైమేదీ? అన్నాడు మార్యం దిలీప్ లేచాడు.

నేను పోతానండి తెలిస్తే వారింటి కెళ్తా.

వెళ్ళి యేమి చేయగలవు దిలీప్ ఈపాటి కయిపోయి ఉండాలి నాడిచాలా వీక్‌గా ఉన్నాది అన్నా శివానందం

పోనీయండి అంత్యక్రియలలో సాయపడతాను.

దిలీప్ వెళ్లినవేపే చూశారు తక్కినిద్దరూ.